GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా


సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

శుక్రవారం , జులై 04, 2025 పేజీలు 3

బిల్లు కట్టలేదని అడిగినందుకు

## విద్యుత్ శాఖ అధికారులపై దాడి



. టి మీడియా, జులై 3 ,పినపాక ప్రతినిధి:
కొత్తగూడెం సర్కిల్ బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక రిక్షా కాలనీలో నేడు జరిగిన సంఘటన మండలంలో రిక్షా కాలనీలో నివాసం ఉంటున్న ఆలోత్ శాంతి అనే మహిళ కరెంట్ బిల్లు కట్టలేదని అడిగినందుకు విద్యుత్ శాఖ అధికారులు అయినా ఎ ఎల్ యం శ్రీనివాస్ పై విచక్షణ రహితంగా ఆమె దాడి చేశారు . విద్యుత్ శాఖ అధికారులు కరెంట్ కట్ చేసే సమయంలో ఆ మహిళ వాగ్వివాదం దిగినారని స్పష్టం చేశారు . అక్కడ ఉన్న పంచాయితీ కార్మికులు విద్యు శాఖ అధికారుల తప్పు ఏమి లేదని పేర్కొన్నారు . గుడుంబా తయారు చేసే ప్రాంతం కావడం తో వారు ప్రణాళిక ప్రకారం విద్యుత్ శాఖ అధికారుల పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఎ ఎల్ యం శ్రీనివాస్ తెలిపారు . ఇట్టి సంఘటన పై విచారించి తగిన కఠిన చర్యలు తీసుకోవాలని , పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని తెలిపారు.



## వన దేవతలను దర్శించుకున్న శైలజ రామయ్యర్

3లో

# నగరానికి ధీటుగా కూసుమంచి అభివృద్ధి

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

-అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

టీ మీడియా, జూన్ 3 ,కూసుమంచి:
నగరాలకు ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంత్రివర్యులు, కూసుమంచి మండలంలో ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిలతో కలిసి గురువారం పర్యటించి పలు రోడ్డు నిర్మాణ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు.ధర్మతండా గ్రామంలో 36 లక్షలతో కూసుమంచి ఆర్ అండ్ బి రోడ్డు నుండి ధర్మతండా వరకు చేపట్టిన రోడ్డు మరమ్మతుల పనులకు, లోక్యాతండా గ్రామంలో ఒక కోటి 26 లక్షలతో లోక్యాతండా నుండి ధర్మతండా వరకు, ఒక కోటి 16 లక్షలతో లోక్యాతండా నుండి అగ్రహారం వరకు చేపట్టిన రోడ్డు మరమ్మత్తు పనులకు, కోక్యాతండా గ్రామంలో 2 కోట్ల 90 లక్షలతో కోక్యాతండా నుండి వీర్యాతండా వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, గన్యాతండా గ్రామంలో



3 కోట్ల 30 లక్షలతో గన్యా తండా నుండి మోటాపురం వీరన్న స్వామి టెంపుల్ వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కూసుమంచి గ్రామంలో 6 కోట్ల 50 లక్షలతో చేపట్టిన జంక్షన్ అభివృద్ధి పనులకు, ఖమ్మం – కోదాడ, కూసుమంచి, నేలకొండపల్లి పట్టణ పరిధిలోని కూసుమంచి, నేలకొండపల్లి రోడ్డులో ఏర్పాటు చేయు డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.కోక్యా తండాలో నిర్మాణంలో ఉన్న బాణోత్ సురేష్, భూమిక ల ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని మంత్రి పరిశీలించారు. నిర్మాణంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ప్రభుత్వం నుండి ఉచితంగా ఇసుక అందిస్తున్నట్లు, నిర్మాణం పూర్తి అయిన వాటికి దశల వారిగా ప్రతి సోమవారం విడతలుగా నేరుగా లబ్దిదారుని ఖాతాల్లో జమచేస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూలి కూసుమంచి, నేలకొండపల్లి మండల హెడ్ క్వార్టర్ లలో 6 కోట్ల 50 లక్షల రూపాయలతో చేపట్టిన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్, జంక్షన్ అభివృద్ధి పనులు కొద్ది నెలల్లో పూర్తి చేస్తామని, ఖమ్మం నగరానికి ధీటుగా కూసుమంచి మండల హెడ్ క్వార్టర్ ను తయారు చేస్తామని అన్నారు.. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుమారు ఐదున్నర కోట్ల రూపాయలతో మంజూరు చేశామని, త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు.18 నెలల కాలంలో ధర్మతండా గ్రామంలో 22 లక్షల రూపాయలతో అంతర్గత రోడ్లు పూర్తి చేశామని, 20 లక్షల రూపాయలతో గిరిజన శాఖ ద్వారా పలు అభివృద్ధి పనులు, లోక్యతండా గ్రామంలో 70 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రాల అభివృద్ధి, 4 లక్షల రూపాయలతో త్రాగు నీటి సరఫరా పనులు, కొక్యా తండా లో 14 లక్షలు ఖర్చుపెట్టి సిమెంట్ రోడ్లు, 12.35 లక్షలతో అంగన్వాడీ భవనం, 10 లక్షలు ఖర్చు పెట్టి మంచినీటి సమస్య తీర్చుకున్నామని అన్నారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గత 18 నెలల కాలంలో సుమారు 1400 నుంచి 1500 కోట్ల రూపాయలతో

మిగతా 3లో





## మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలి

-పిల్లలకు నోటు పుస్తకాలు పలకలు

టి మీడియా, జులై3,పినపాక ప్రతినిధి:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం కరకగూడెం మండలంలోని కొత్తూరు, చొప్పాల గొత్తి కోయ గ్రామాలలో కరకగూడెం పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక విద్యార్థులు, విద్యార్థినులకు పలకలు, పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఏడూ ళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు,కరకగూడెం ఎస్ఐ పి.వి .ఎన్ రావు మాట్లాడుతూ, ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లోనూ సహకరించవద్దని స్పష్టంచేశారు. ప్రజలు ప్రభుత్వానికి తోడుగా ఉండి అభివృద్ధి మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మావోయిస్టుల సిద్ధాంతాలు కాలం చెల్లినవని, యువత చదువు ద్వారా ఉన్నత స్థానాలకు చేరాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలా పాల్లో పాల్గొనకుండా, అసాంఘీక శక్తులకు దూరంగా ఉండాలన్నారు. మావోయిస్టులకు సహకరిస్తే కేసులు, జైలు శిక్షలు ఎదుర్కొనాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ టీజీఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.

# సమర్థవంతంగా వరద అంచనాలు

-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

-నగరానికి ప్రమాద హెచ్చరికల ఎస్.ఓ.పి.

టీ మీడియా, జూన్ 3 ,ఖమ్మం:
వరద ఉధృతి అంచనాలను సమర్థవంతంగా అందించాలని, ఆ దిశగా పటిష్ట వ్యవస్థను జిల్లాలో ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జిల్లా కలెక్టర్, తన క్యాంపు కార్యాలయంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి విపత్తుల సన్నద్ధతపై సంబంధిత అధికారులతో గురువారం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి విపత్తుల గురించి మనకు ఎంత త్వరగా తెలిస్తే అంత త్వరగా ప్రజల సంరక్షణకు చర్యలు తీసుకోవచ్చని అన్నారు. వరద అంచనా వ్యవస్థ కట్టుదిట్టంగా పని చేయాలని, నీటి వనరుల్లో నీటి నిల్వలు, పైన ఉన్న మహబూబాబాద్, వరంగల్ జిల్లాలలో కురిసే వర్షాలు, వస్తున్న వరద వివరాలను నీటి పారుదల శాఖ అధికారులు రెగ్యులర్ గా మానిటర్ చేయాలని అన్నారు.భద్రాచలంలో వరద ఉధృతి సంబంధించి పకడ్బందీ వ్యవస్థ



ఉందని, భద్రాచలం వద్ద వరద వివరాలు ప్రతి గంటకు తెలుస్తాయని, ఆ దిశగా ఖమ్మం జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని, వరద ఉధృతి ఎప్పటికప్పుడు సమర్థవంతంగా అంచనా వేయాలని అన్నారు. తీర్థాల, మున్నేరు, ఆకేరు, తదితర వాటి వద్ద నీటి ప్రవాహం, నీటి నిల్వ ఎప్పటికప్పుడు మానిటర్ చేయాలని అన్నారు. జిల్లాలో అవసరమైన చోట వాటర్ గేజ్ ఏర్పాటు చేయాలని అన్నారు. గత వరదలను దృష్టిలో ఉంచుకొని మన జిల్లాకు వరద ఎంత వస్తుంది అనే సమాచారం ముందుగానే అందేలా చూడాలని, దీనికి సంబంధించి బాధ్యతలను నీటిపారుదల శాఖకు అప్పగిస్తూ మెమో జారీ చేయాలని అన్నారు.జిల్లాలో ఉన్న నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, రెవెన్యూ అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారు చేసి, ప్రతి నీటి వనరుల పరిస్థితులు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. వాటర్ గేజ్ జిల్లాలో ఎక్కడ పెడ్తారు వంటి వివరాలను, రాబోయే 3 నెలల పాటు రిపోర్టింగ్ షెడ్యూల్ సిద్దం చేసి సోమవారం నాటికి అందించాలని కలెక్టర్ ఆదేశించారు.విపత్తుల సమయంలో ప్రజలకు కమ్యూనికేషన్ చాలా వేగంగా జరగాలని అన్నారు. మున్నేరు నది ఖమ్మం నగరానికి మొదటి, రెండవ, మూడవ ప్రమాద హెచ్చరికలు ఎప్పుడు జారీ చేయాలి, ఏ హెచ్చరిక సమయంలో ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయి, ఎటువంటి చర్యలు తీసుకోవాలో ఎస్.ఓ.పి. సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం అర్బన్, రూరల్ ప్రాంతాలలో వరద విపత్తు నిర్వహణ బాధ్యత అధికంగా రెవెన్యూ వ్యవస్థపై ఉంటుందని, అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్

మిగతా 3లో



## వైద్య సిబ్బంది సన్నద్ధం కావాలి

-కలెక్టర్ జితేష్ వి పాటిల్

టీ మీడియా, జూన్ 3 ,భద్రాద్రి కొత్తగూడెం:
కలెక్టర్ జితేష్ వి పాటిల్ కలెక్టరేట్ కార్యాలయంలోవైద్యాధికారులు, జిల్లా వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు.జిల్లాలో భారీ వర్షాలు నేపథ్యంలో రాబోయే రోజుల్లో విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందున ఆసుపత్రి సిబ్బంది పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని కలెక్టరేట్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్ లకు ఆదేశాలు ఇచ్చారు. అన్ని రకాల మందులు, రీఏజెంట్లు, టెస్టింగ్ కిట్లు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని చెప్పారు.వివిధ హోదాల్లో ఉన్న వైద్య సిబ్బంది సమయపాలన పాటించి 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు .ఇప్పటికే అన్ని ఆసుపత్రులలో కావాల్సిన మందులు రీఏజెంట్లు

మిగతా 3లో

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి



**టి మీడియా, జూలై 3,పాలకవీడు :**
విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందాడు. ఈ విషాద సంఘటన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం మిగడంపాడు తండాలో గురువారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. సపవత్ బిచ్చ (45) అనే వ్యక్తి గ్రామంలో ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తున్నాడు. అదే గ్రామానికి చెందిన ఓ రైతుకు సంబంధించిన ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలించడానికి వెళ్లగా ఎడ్జ్ ఫీజ్ వైరు తెగిపడి ఉండడాన్ని చూసుకోకపోవడంతో కరెంట్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. బిచ్చాకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## వన దేవతలను దర్శించుకున్న శైలజ రామయ్యర్



**టి మీడియా, జూలై 3,ములుగుబ్యూరో :**
వన దేవతలు మేడారం సమ్మక్క, సారలమ్మలను గురువారం రెవెన్యూచ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, అడ్వైజర్ గోవింద హరి దర్శించుకున్నారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన వారికి కలెక్టర్ దివాకరతో పాటు పూజారులు, దేవదాయ శాఖ ఈవో వీరస్వామిలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు గిరిజన సంప్రదాయ పద్ధతులను ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారంలోని ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో 2026 జనవరి 28 నుంచి జరిగే అమ్మవార్ల మహా జాతరలో భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన సౌకర్యాలు పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.



## తుడుం దెబ్బ ఆధ్వర్యంలోకి వినతి పత్రం

**టి మీడియా, జూలై 3,దమ్మపేట:**
దమ్మపేట మండల పరిధిలో అన్యాకాంతమైన ప్రభుత్వ భూములను సర్వే చేసి భూమి లేని నీరు పేదలకు పంచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ దమ్మపేట మండల అధ్యక్షులు సున్నం శ్రీను ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వోకి మెమొరండం ఇవ్వడం జరిగింది. సున్నం శ్రీను మాట్లాడుతూ మండల వ్యాప్తంగా సుమారు 15000 ఎకరాల ప్రభుత్వ భూమి అన్యకాంతం అయినదని, ప్రభుత్వ భూములపై భూ బకాసురులు పాగావేసి ఉన్నారని, ఏజెన్సీ ప్రాంతం 5వ షెడ్యూల్ ఏరియా,1/70 యాక్ట్ అమలులో ఉన్న ప్రాంతంలో భూ అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ భూములను కబ్జా చేసిన కబ్జా రాయుళ్లపై చర్యలు తీసుకోవాలని, కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి భూమి లేని నీరు నిరుపేదలకు ఇవ్వాలని, దమ్మపేట మండలం ముష్టిబండ, వడ్లగూడెం గ్రామ పరిధిలో ఉన్న సర్వే నంబర్ 114 భూమిలో సుమారు 2000 ఎకరాలు పైన కబ్జాకు గురై ఉన్నదని అన్నారు. గుట్టలను, కొండలను పిప్పి చేస్తూ వ్యవసాయ భూములుగా మారుస్తున్నా కూడా అధికారులలో ఎలాంటి స్పందన లేదని,ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చినా కూడా స్పందన కనిపించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రెవిన్యూ అధికారుల స్పందించి కబ్జాకు గురైన భూముల తిరిగి ప్రభుత్వం స్వాదినపర్చుకుని, అర్హులైన పేద ప్రజలకు ఇచ్చేలాగా చర్యలు చెపట్టాలని కోరారు.

## మనస్థాపానికి గురై యువకుడు మృతి

**టి మీడియా, జులై 3 ,పినపాక ప్రతినిధి:**



మణుగూరు సింగరేణి సెక్యూరిటీ కాంట్రాక్టర్ వేధింపులు తాళలేక, మనస్థాపానికి గురై పూనెం సంప్రీత్ మృతి చెందిన ఘటన పినపాక మండలంలోని పోట్లపల్లిలో శుక్రవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో ఉద్యోగం ఇప్పిస్తానని ఒక కాంట్రాక్టర్, మృతుడి వద్ద 1,50,000 రూపాయలు తీసుకొని, ఉద్యోగం ఇవ్వకపోగా మరో 30 వేల రూపాయలు కావాలని డిమాండ్ చేస్తుండటంతో మోసపోయానని గ్రహించిన సంప్రీత్ బుధవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడగా, కుటుంబ సభ్యులు మణుగూరు 100 పడకల హాస్పిటల్ కి తరలించారు. అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం భద్రాచలం తరలించగా, చికిత్స పొందుతూ గురువారం మధ్యాహ్నం మృతి చెందాడు. తన చావుకు కారణం సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వహకులే అంటూ సూసైడ్ నోట్ లో పేర్కొన్నాడు.

## భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక పురస్కారం



**- పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు**

**-అంతర్జాతీయ కథల, కవితల**

**పోటీల ఫలితాలు వెల్లడి**

**టి మీడియా, జూలై 3,ఖమ్మం:**
ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన కవి మాల్యాశ్రీకి ఈ ఏడాది భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక సాహితీ పురస్కారం-2025 అందజేయనున్నట్లు పురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్ పేర్కొన్నారు. ఖమ్మంలోని పురిమళ్ల ఫౌండేషన్ కార్యాలయంలో గురువారం వారు మీడియాతో మాట్లాడారు. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి కథల, కవితల పోటీల ఫలితాలను వెల్లడించారు. అదే సందర్భంలో ఈ ఏడాది కవి మాల్యాశ్రీకి భోగోజు పురుషోత్తం-సముద్రమ్మ స్మారక పురస్కారం-2025 అందజేయాలని నిర్వహణ కమిటీ నిర్ణయించిందన్నారు. త్వరలో జరుగబోయే ఫౌండేషన్ వార్షికోత్సవ సభలో మాల్యాశ్రీకి పురస్కారంతో పాటు పది వేల నగదు అందజేసి సత్కరించనున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో సాహిత్యరంగంలో విశేష కృషి చేస్తున్న సుప్రసిద్ధ కవులకు ఈ పురస్కారాన్ని ప్రతి ఏడాది అందజేస్తున్నట్లు తెలిపారు.

**పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీ విజేతలు వీరే :**
పురిమళ్ల శ్రీరాములు స్మారక కథల పోటీల్లో 5 వేల నగదు ప్రథమ బహుమతిని రంగనాథ్ సుదర్శన్(ఇల్లందు) రాసిన 'మైలంటని మహాలక్ష్మీ' కథ గెలుచుకుంది. 4 వేల నగదు ద్వితీయ బహుమతిని యస్వీ కృష్ణ(హైదరాబాద్) రాసిన 'ఇంధనం' కథ గెలుచుకుంది. 3 వేల నగదు తృతీయ బహుమతిని జివి హేమతల(గుంటూరు) రాసిన 'గ్రహణం ' కథ గెలుచుకుంది. వెయ్యి రూపాయల కన్సోలేషన్ బహుమతులను మంత్రి ప్రగడ శ్రీనివాసరావు(ఖమ్మం) రాసిన 'స్వీయ శిల్పి', పెమ్మరాజు విజయురామచంద్ర(హైదరాబాద్) రాసిన 'డక్కీ', ఎస్‌బిఎస్ శ్రీనివాస్ పోలిశెట్టి (కాకినాడ) రాసిన 'డెంజరస్ డెవిల్స్', నల్లబాటి రాఘవేంద్రరావు(హైదరాబాద్) రాసిన 'మొట్ట మొదటి అడుగు', సయ్యద్ గఫార్(హైదరాబాద్) రాసిన 'షికార్' కథలు ఎంపికయ్యాయి.

**పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీ విజేతలు వీరే**
పురిమళ్ల పద్మజ స్మారక కవితల పోటీల్లో 4 వేల నగదు ప్రథమ బహుమతికి చిందం రమేష్(జగిత్యాల) రాసిన 'విషాద కావ్యం' కవిత ఎంపికైంది. 3 వేల నగదు ద్వితీయ బహుమతికి పొత్తూరి సీతారామరాజు(కాకినాడ) రాసిన 'సాగనీ పయనం' కవిత ఎంపికైంది. 2 వేల నగదు తృతీయ బహుమతికి అవ్వారు శ్రీధర్‌బాబు(నెల్లూరు) రాసిన 'జూమ్ చెయ్' కవిత ఎంపికైంది. వెయ్యి రూపాయల నగదు పొందే కన్సోలేషన్ బహుమతులకు శింగరాజు శ్రీనివాసరావు(ఒంగోలు) రాసిన 'ఆరవ శక్తి', కటుకోజ్వల రమేష్(ఖమ్మం) రాసిన 'కాలధర్మం', మామిడిశెట్టి శ్రీనివాసరావు (పశ్చిమ గోదావరి) రాసిన 'మనిషతనమై మొలకెత్తి' కవితలు ఎంపికయ్యాయి. విజేతలందరికీ త్వరలో ఖమ్మంలో జరుగబోయే వార్షికోత్సవ సభలో బహుమతులను ప్రదానం చేయనున్నట్లు పురిమళ్ల సునంద, భోగోజు ఉపేందర్‌రావు తెలిపారు.

## కాంగ్రెస్ సభను జయప్రదం చేయాలి

**పార్టీ మండల అధ్యక్షుడుఓరుగంటి బిక్షమయ్య**

**టి మీడియా, జూలై 03,పినపాక ప్రతినిధి:**



హైదరాబాదులోని ఎల్బీనగర్ స్టేడియంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జై బాబు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, రాబోయే స్థానిక ఎన్నికల దృష్ట్యా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు . పీసీసీ కార్యవర్గం నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసే ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చెయ్యాలని కోరారు.



## ఎన్నికలలో బిఎల్వోల పాత్ర కీలకం

**- తహాశీల్దార్ సునీతా ఎలిజబెత్**

**టీ మీడియా, జూలై 3, ముదిగొండ**
:ఎలక్షన్ కమిషన్ తెలంగాణ వారు కండక్ట్ చేసిన ప్రొజెక్టర్ ద్వారా బూత్ లెవెల్ అధికారులకు- సూపర్వైజర్లకు ట్రైనింగ్ లో భాగంగా ట్రైనింగ్ ఇన్చార్జి ఆఫీసర్ మండల తహాశీల్దార్ ఆధ్వర్యంలో ముదిగొండ రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ముదిగొండ మండల పరిధిలో ఉన్న సహాయ ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లు, బిఎల్ఓ సూపర్వైజర్లు అందరూ గురువారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ మాట్లాడుతూ...రానున్న ఎన్నికలలో బిఎల్వోల పాత్ర అత్యంత కీలకమని ప్రతి బిఎల్ఓ తమ విధిని సక్రమంగా నిర్వహించాలని, ఓటర్లకు అవగాన కల్పించాలని వివరించారు. అనంతరం ఎన్నికలకు ముందు రోజు, ఎన్నికలు జరిగే రోజు పని చేసే విధానం, ఈవీఎం , వివి ప్యాట్ నిర్వహణ, ఇతర అంశాలపై శిక్షకులు వీరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గం లెవెల్ ట్రైనర్,ఏఎల్ఎమ్టీస్, మాష్టర్ ట్రైనీస్ పి.సురేష్, టీ శ్రీనివాసరావు, డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు వహీదా సుల్తానా,ప్రసన్న కుమార్,బూత్ లెవెల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ లుగా నరసింహారావు

**టీ.మీడియా,జూలై3,చింతూరు:**
తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్చార్జులుగా ఓబుల్లనేని నరసింహారావు కో క్లస్టర్ గా పొదిలి రామారావు లను రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు జాతీయ పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సూచన మేరకు తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాసరావు నియమించారు.

## భయం పోవడానికె సివిక్ యాక్షన్ ప్రోగ్రాం

**- కమాండెంట్ పార్థసారథి**

**టీ.మీడియా,జూలై3,చింతూరు:**



పోలీసులంటే భయం పోవడానికి, పోలీసులతో కలిసి మెలిసి ఉండటానికి, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా చేయడానికి, సివిక్ యాక్షన్ ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తామని సి ఆర్ పి ఎఫ్ 219 బెటాలియన్ కమాండెంట్ పార్థసారథి పేర్కొన్నారు. చతిస్గడ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా బేజి గ్రామంలో గురువారం సిఆర్పిఎఫ్ 219 బెటాలియన్ కమాండెంట్ పార్థసారథి ఘోష్, అసిస్టెంట్ కమాండెంట్ యాష్ గౌతమ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ గ్రామస్తులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు, రేడియోలు, వ్యవసాయ సామాగ్రి, వృద్ధులకు, మహిళలకు రగ్గులు, దుప్పట్లు, విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. గ్రామస్తులతో సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బేజి గ్రామస్తులు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి

## ఎమ్మెల్యే బియ్యం వితరణ



**టీ మీడియా,జులై 3,సింగరేణి(కారేపల్లి) :**
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉసిరికాయలపల్లి సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి అమీర్ కుటుంబానికి వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఒక క్వింటా బియ్యంను వితరణ చేశారు. సంస్మరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే అందించిన బియ్యం ను కాంగ్రెస్ నాయకులు అమీర్ కుటుంబానికి గురువారం అందజేశారు. ఎమ్మెల్యే ఫోన్‌లో అమీర్ కుటుంబాన్ని అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ అడ్డగోడ ఐలయ్య, కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి టోనీ, నాయకులు భీముడు నాయక్, బోడ సెట్రాం, రెడ్డబోయిన శ్రీను, గుగులోత్ రాజు, రెడ్డబోయిన జగ్గయ్య, బోడ రవి, లకావత్ గోపి, ఇస్లావత్ శంకర్, ఉడుగుల వెంకటేశ్వర్లు, తాండ్ర కార్తీక్, బర్మవత్ భారతి, పొడుగు శ్రీను, గుంపిడి నాగేశ్వరరావు, దాసరి మల్లయ్య, డాక్టర్ రఫీ, హమీద్, భూక్యా మాన్సింగ్, గుగులోత్ బాబు, డాక్టర్ గుగులోత్ మంగ్యా తదితరులు పాల్గొన్నారు.

## 5న కార్యకర్తలకు రాజకీయ తరగతులు

**టీ మీడియా,జులై 3,సింగరేణి(కారేపల్లి) :**
సీపీఐ(ఎం) కారేపల్లి మండల కార్యకర్తలకు రాజకీయ శిక్షణ తరగతులు ఈనెల 5,6 తేదిలలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) కారేపల్లి మండల కార్యదర్శి కే.నరేంద్ర తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ కార్యకర్తలకు సైద్ధాంతిక అవగాహన, ప్రపంచ, దేశ రాజకీయ పరిస్థితులు తెల్పటానికి గాంధీనగర్‌లో రెండు రోజుల పాటు వివిధ అంశాలపై తరగతులు బోధించటం జరుగుతుందన్నారు. రాజకీయ, సైద్ధాంతిక అవగాహన ఉండటం వలన బూర్జువ పార్టీలు అవలంభిస్తున్న విధానాలను ఎత్తిచూపవచ్చన్నారు. ఈ తరగతులను కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



## ప్రభుత్వ భూమిలో ఐటిఐ కళాశాల ఏర్పాటు



## చేయాలని మంత్రి పొంగులేటి కి వినతి

**టీ మీడియా, జూన్ 3 ,తిరుమలాయపాలెం**
:తిరుమలాయపాలెం మండలానికి మంజూరైన ప్రభుత్వ ఐటిఐ కళాశాలను,ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పక్కన గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 254 లో నిర్మించాలని అఖిల పక్షం ఆధ్వర్యంలో గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో నూతన ఐటిఐ కళాశాల నిర్మించడం వలన ప్రత్యేక గుర్తింపుతో పాటుగా ప్రజలు,విద్యార్థులు,కళాశాల అధ్యాపక బృందానికి రవాణా సౌకర్యం సులభతరంగా ఉంటుందని తెలిపారు.అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రహదారి పక్కన నిర్మించాలని భావిస్తున్నామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాలేరు అసెంబ్లీ బిఎస్పీ అధ్యక్ష,కార్యదర్శిలు ఎన్నుబోయిన రమేష్ యాదవ్,కొమ్ము పూలే, బిఆర్ఎస్ మండల నాయకులు గుగ్గిల అశోక్,గద్దల మన్మధరావు,ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు పగిడిపల్లి బాబు,వంగూరి మధు, డిఎస్పీ కొమ్ము నితీష్ మహారాజ్,నేలమర్రి యేసు బాబు,తదితరులు పాల్గొన్నారు.



## వన దేవతలను దర్శించుకున్న శైలజ రామయ్యర్

**టి మీడియా, జూలై 3,ములుగుబ్యూరో :** వన దేవతలు మేడారం సమ్మక్క, సారలమ్మలను గురువారం రెవెన్యూచ, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, అడ్వైజర్ గోవింద హరి దర్శించుకున్నారు. అమ్మవార్ల దర్శనానికి వచ్చిన వారికి కలెక్టర్ దివాకరతో పాటు పూజారులు, దేవదాయ శాఖ ఈవో వీరస్వామిలు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా అమ్మవార్లకు గిరిజన సంప్రదాయ పద్ధతులను ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మేడారంలోని ఐటీడీఏ క్యాంపు కార్యాలయంలో 2026 జనవరి 28 నుంచి జరిగే అమ్మవార్ల మహా జాతరలో భక్తుల సౌకర్యార్థం చేపట్టాల్సిన సౌకర్యాలు పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఉన్నారు.

# అధికార పార్టీ నాయకులకు ఒక చట్టం

## సాధారణ ప్రజలకు మరో చట్టమా.?

**టీ మీడియా, జూన్ 3 ,మధిర:**
అధికార పార్టీ నాయకులకు ఒక చట్టం సాధారణ ప్రజలకు మరో చట్టమా అని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు అధికారులపై మండిపడ్డారు. గురువారం ఎండీఓ కార్యాలయం, ఆర్ అండ్ బి కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేసి ధర్నా నిర్వహించారు. మధిర మండలంలోని తొండల గోపావరం గ్రామ పంచాయతీ పరిధిలోని తొర్లపాడు గ్రామంలో రోడ్డు ప్రక్కన నిర్మించిన ఇల్లు ఆర్ అండ్ బీ అధికారుల ఆదేశాలతో తొలగించడంపై గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారన్నారు. అధికార పార్టీ నాయకులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పేరు ఉపయోగించి ఇలాంటి పనులు చేస్తున్నట్లు తెలిపారు. తొండల గోపారం గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్ అండ్ బి స్థలం ఆక్రమణకు గురైతే తప్పకుండా వెలికి తీయాలని, ఆ విషయంలో అన్ని రాజకీయ పార్టీల పట్ల అధికారులు సమాన చర్యలు తీసుకోవాలని కోరారు.ఆ గ్రామ పంచాయతీ పరిధిలో ఏ ఒక్కరికి నోటీసులు ఇవ్వకుండా కేవలం సీపీఎం కార్యకర్త మద్దాల ఏబుకు మాత్రమే నోటీసు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు?. గ్రామంలో అన్యాక్రాంతమైన దళితుల ఇళ్ల స్థలాలు సర్వే నంబర్ 17 నందు వెంటనే హద్దులు ఏర్పాటు చేయాలని, ఆ స్థలాలను ఇంటి స్థలం లేని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మధిర మండల కార్యదర్శి మందా సైదులు, జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య, డివిజన్ నాయకులు పాపినేని రామనరసయ్య, ఎర్రుపాలెం మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, మధిర పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, నాయకులు నాయుడు శ్రీరాములు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వివాహిత అనుమానాస్పద మృతి



**టీ మీడియా, జూన్ 3 ,మధిర**
: వివాహిత మహిళ అనుమానాస్పదంగా మృతి చెందింది. ఈ సంఘటన మధిరలోని సాయినగర్‌లో గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మడుపల్లికి చెందిన పారా కిశోర్, లక్ష్మి దంపతుల కుమార్తె అంజలి (21). గత ఏడాది సెప్టెంబర్ 9న సిరిపురం గ్రామానికి చెందిన తడికమల్ల రాము ను అంజలి ప్రేమ వివాహం చేసుకుంది. వీరిద్దరూ మధిరలోని సాయి నగర్‌లో నివాసం ఉంటున్నారు. కాగా గురువారం ఆమె అనుమానాస్పద రీతిలో మృతిచెంది పడి ఉంది. అంజలి తండ్రి కిశోర్ స్పందిస్తూ.. రాము తమ కుమార్తెను వివాహం చేసుకున్నప్పటి నుండి మానసికంగా, శారీరంగా వేదిస్తున్నట్లు తెలిపాడు. కుమార్తె మృతిపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మధిర వన్ టౌన్ సీఐ రమేశ్ తెలిపారు.



## ఫైర్ సేఫ్టీ లేని పాఠశాలలపై చర్యలు : -కట్టా శ్రీనివాస్

**టీ మీడియా, జూన్ 3 ,రామగిరి :**
నల్లగొండ జిల్లా కేంద్రంలో అగ్ని ప్రమాద శాఖ అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టా శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా విద్యా శాఖ ఏడీకి గురువారం వినతి ప్రతం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలలు ఫైర్ సేఫ్టీ అనుమతులు లేకుండా నడుస్తున్నా విద్యా శాఖాధికారులు పట్టించుకోకుండా విద్యార్థుల జీవితాన్ని ఫణంగా పెడుతున్నారని విమర్శించారు. కాగా కొన్ని పాఠశాలలు అనుమతులు ఒక అనుమతి మీద 4, 5 పాఠశాలలు నడిపిస్తుంటే ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవట్లేదని తెలిపారు.పట్టణంలో దాదాపు 60 శాతం పాఠశాలలు అగ్నిమాపక శాఖ అనుమతి తీసుకోలేదని, ఈ విషయం మీద ఆధారాలతో సహా పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని విమర్శించారు. వారం, పది రోజుల్లో చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ముందు అదేవిధంగా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన చేపట్టనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పట్టణాధ్యక్షుడు అంబటి ప్రణీత్, నకిరేకల్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు జెట్టి శివప్రసాద్, నాయకులు జనంపల్లి జాన్, ప్రేమ్, రమేశ్, అంగోతు బాలాజీ నాయక్, చింత మధు, భరత్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎదుట చిరు వ్యాపారుల నిరసన

**టి మీడియా, జులై ,కోదాడ :**
కోదాడ పట్టణ పరిధిలోని మున్సిపల్ కార్యాలయం చుట్టూ ఉన్న డబ్బా కొట్లు, మండపం ఏరియాలో ఉన్న డబ్బా కొట్లను తొలగించి తమను రోడ్డున పడేయవద్దంటూ చిరు వ్యాపారులు మున్సిపల్ కార్యాలయం ముందు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు చిరు వ్యాపారస్తులు మాట్లాడుతూ.. తాము గత 30 సంవత్సరాలుగా చిన్న, చిన్న డబ్బా కోట్లు ఏర్పాటు చేసుకుని కుట్టు మిషన్లు, చిరు వ్యాపారాలు చేసుకుంటూ బ్రతుకుతున్నట్లు తెలిపారు.ఇప్పటికిప్పుడు తమను ఖాళీ చేయిస్తే ఎలా బతకాలని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ రాత పూర్వకంగా నూతనంగా నిర్మించే షాపింగ్ కాంప్లెక్స్ లో తమకు షాపులు కేటాయిస్తామని హామీ ఇస్తే సహకరించి ఖాళీ చేస్తామన్నారు. లేని పక్షాన బలవంతంగా ఖాళీ చేయించాలని చూస్తే అందరం కలిసి అడ్డుకుంటామని పేర్కొన్నారు.

## నగరానికి ధీటుగా

అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను మంజూరు చేసుకున్నామని తెలిపారు. ప్రజల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడినందున ఇంత అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు.. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ పనులు చేపట్టడం సంతోషకరమని అన్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, శంఖుస్థాపన చేసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ మిషన్ భగీరథ వాణిశ్రీ, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, విద్యుత్ శాఖ ఏడిఇ లోక్యా నాయక్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమర్ధవంతంగా

ఆదేశించారు. జిల్లాలో ఉన్న నీటి వనరులను పరిశీలించి తెగిపోకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్.ఇ. ఎం. వెంకటేశ్వర్లు, ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఖమ్మం ఆర్డిఓ జి. నరసింహారావు, ఇర్రిగేషన్ డి.ఇ. లు, ఖమ్మం అర్బన్, రూరల్ తహసిల్దార్ లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది సన్నద్ధం కావాలి

,మౌలిక వసతులు మరియు ఆధునిక యంత్రాలు ఏర్పాటు చేసిన క్రమంలో రాబోయే రోజుల్లో రోగు లను ఎటువంటి ఇబ్బంది లేకుండా పూర్తి స్థాయిలో సన్నద్ధం కావాలని సూచించారు. అదేవిధంగా ఆసుపత్రులలో ఎటువంటి చిన్న చిన్న సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి తగిన పరిష్కార ఏర్పాట్లు తాను చేస్తాననిఅవసరమైననిధులుమంజూరుకిఏర్పాట్లుచేస్తాననితెలిపారు.ఆసుపత్రిలోఇన్సులిన్,మలేరియామందులుఅందుబాటులోలేవనివాటిగురించి వైద్యసిబ్బందిజిలా కలెక్టర్దృష్టికి తీసుకు రాగా రాష్ట్ర అధికారులతో మాట్లాడివాటిని అందుబాటులోకి తీసుకొనిరాడానికి ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు .ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు, వివిధ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు,ఫార్మసిస్టులు ,నర్సింగ్ సూపరింటెండెంట్ లు మరియు శానిటేషన్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలి

### సీఐటీయు జిల్లా కోశాధికారి జి పద్మ

**టి మీడియా, జులై , దుమ్ముగూడెం**
ప్రజల దాహార్తిని తీరుస్తూ ప్రతిరోజు శుద్ధ జలాలు అందజేస్తున్న మిషన్ భగీరథ కార్మికులకు కనీస వేతనాలు అందజేయాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జి.పద్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం కోరుతూ సీఐటీయూ అనుబంధ తెలంగాణ మిషన్ భగీరథ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏఈకి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ... కార్మిక వ్యతిరేక కోడ్‌లను రద్దు చేయాలని, 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు స్వచ్ఛందంగా పాల్గొన్నాలని అన్నారు. కార్మికులకు జీతాలు పెంచే హక్కును యాజమాన్యాలకు అప్పగించే విధంగా మోడీ చట్టాల మార్పు చేసిందని, దాని ఫలితంగా కార్మికులు ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని తక్షణమే ఈ కోడ్ లను రద్దు చేయాలని అన్నారు.